కర్నూలు | నంద్యాల
వార్త
10 డిసెంబరు, 2023 ఆదివారం పేజీలు 4

# రామాయణం రచించిన మహాకవి వాల్మీకి మహర్షి

**:-వాల్మీకి విగ్రహానికి రూ.50 వేలు విరాళం**
**:-శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు**



**చెట్నహళ్ళి(మంత్రాలయం), డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఆదర్శప్రాయుడైన శ్రీ రాముని గొప్పతనం వివరించే రామాయణం రచించిన మహాకవి వాల్మీకి మహర్షి అని మంత్రాలయం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో నూతనంగా ఏ ర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని పీఠాధిపతి ఆవిష్కరించారు. వాల్మీకుల ఆరాధ్య గురువయిన వాల్మీకి మహర్షి రచించిన గ్రంధంద్వారా శ్రీ రాముడు పితృవాక్య పరిపాలకుడని అవనికి తెలియవచ్చిందన్నారు. అలాంటి మహనీయుని విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ విగ్రహానికి రూ.50,000 విరాళం అందిస్తున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు సంఘం నాయకులు ట్రాక్టర్ దుళ్ళయ్య మాట్లాడుతూ గ్రామంలోని బీరప్పగుడి వద్దఉన్న స్థలంలో ప్రత్యేక హోమాలు చేసి సుమారు రూ.2 లక్షల వ్యయంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు పీఠాధిపతి రావడం చాలా ఆనందదాయకమన్నారు. ఏ నాయకుడి వద్దనుండి విరాళాలు సేకరించకుండా కులస్తులతో కలిసి ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలువ బీమయ్య, లక్ష్మయ్య, చేపల నాగేష్, చిన్న ఈరన్న, పెద్ద ఈరన్న, తిక్కస్వామి, తలారి గోవిందు అధిక సంఖ్యలో వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**- టిడిపితోనే యువతక భవిష్యత్తు**



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 9, ప్రభాతవార్త:** యువతకు మంచి భవిష్యత్తు కావాలంటే తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలవాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని మౌర్యాఇన్‌లో హెచ్‌డిఆర్ యూత్ నాయకులు శివ అధ్వర్యంలో జనార్ధన్‌తో పాటు భారీగా యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం 6వ వార్డుకు చెందిన మాలిక్ బాషతో పాటు పలువురు స్థానికులు టిడిపి నేత ఇబ్రహీం అధ్వర్యంలో టిడిపిలో చేరారు. టీజీ భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపికి మద్దతు ఇచ్చి యువకులు సరైన నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులు అర్థం చేసుకొని ప్రజల్లో కూడ చైతన్యం తీసుకురావాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువత భవిష్యత్తుకు మంచిమార్గం తీసుకువస్తారన్నారు. కర్నూలులో తాను ఎమ్మెల్యే అయితే ఈప్రాంత రూపురేఖలు మారుస్తానని హామి ఇచ్చారు. కర్నూలుకు వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని సాధ్య సాధ్యాలను వివరించారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు తెలియజేప్పాలని కోరారు. పార్టీలో చేరినవారిలో శ్రీకాంత్, కిరణ్, నవీన్, ముక్తియార్, శంకర్, అనిల్, వినోద్ ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మెహబూబ్, విజయలక్ష్మీ, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

## "మహిమాన్వితుడు నేలబిళం 'మల్లేశ్వరుడు' .."

**- అత్యంత ప్రాశస్తం కలిగిన ఆలయంగా గుర్తింపు ..**
**- కార్తీక కడ సామవారం ఉత్సవాలకు ముస్తాబు**
**- తాడిపత్రి డిపో నుండి ప్రత్యేక బస్సులు**



**బందార్లపల్లి(కొలిమిగుండ్ల), డిసెంబరు 9, ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన బందార్లపల్లె గ్రామ సమీపంలో గల నేలబిళం మల్లేశ్వరస్వామి ఆలయం కార్తీక మాసంలో బాగంగా ప్రతి ఏటా జరిగే ఉత్సవాలకు ప్రత్యేకంగా ముస్తాబయ్యింది. మండలంలోని అతి పురాతన దేవాలయాల్లో నేలబిళం మల్లేశ్వరస్వామి ఆలయం ప్రత్యేక చరిత్ర కలిగినదిగా ఈ ప్రాంతంలో పేరుగాంచింది. మండల ప్రజలతోనే కాక అనంతపురం, కడప, కర్ణాటక, తదితర ప్రాంతాల ప్రజలచే కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్యదైవంగా మల్లేశ్వరస్వామి పూజలందుకుంటున్నాడు. బందార్లపల్లె గ్రామానికి దూరంగా గుహల ప్రాంతంలో వెలసిన శ్రీ నేలబిళం మల్లేశ్వరస్వామి క్షేత్రం మహిమాన్వితమైన శైవక్షేత్రంగా విరాజిల్లుతోంది. ముఖ్యంగా కార్తీకమాసంలో వివిధ ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయం కార్తీక మాసాంతం కిక్కిరిసిపోతుంది. ప్రధానంగా కార్తీకమాసంలో చివరి సోమవారం సందర్భంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం పురాతన కాలంగా ఇక్కడ అనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా నేలబిలం మల్లేశ్వరస్వామి స్వామి వారి కళ్యాణం, రథోత్సవం కార్యరకమాలను కన్నులపండువగా కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. తిరుణాల మహోత్సవాలను చూడడానికి రెండు కన్నులు చాలవనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆలయ ఆవరణంలో ఉన్న గుహల్లో పూర్వకాలంలో మునీశ్వరులు తపస్సు చేసేవారని అదే సమయంలో మల్లేశ్వరస్వామిని దర్శించుకునే వారని ప్రతీతి. ఇప్పటికి కూడా ఈ గుహల్లో మునీశ్వరులు సంచరిస్తుంటారని వారి తపఃసిద్ది వల్లే ఈ ఆలయం భక్తుల ఆరాధ్యదైవంగా వెలుగొందుతోందని మల్లేశ్వరస్వామి భక్తుల అపారమైన నమ్మకం.

ఆలయచరిత్ర : నేలబిళం సమీపంలోని పంటపొలాల్లో ప్రతిరోజు రాత్రి సమయాల్లో ఒక ఆవు వచ్చి రైతులు సాగు చేసిన పంటను తినివేస్తుండేది. పగలంతా పంటపొలాల్లో ఉంటూ పంటను కంటికిరెప్పలా కాపాడుకున్న రైతులకు రాత్రి సమయాల్లో ఇలా పంటలను పాడు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా చింతిస్తూ ఎలాగైనా ఆ ఆవును బంధించాలని ఓ రాత్రి కాపుకాశారు. యధాప్రకారం ఆవు వచ్చి పంటను తిని సమీపంలోని బిళం(గుహ)లోకి వెళ్లింది. కాపుకాసిన రైతులు ఆవు వెంట వెంబడించి గుహలోకి వెళ్లగా అక్కడ మునీశ్వరులు రైతులకు కనబడినట్లు చెబుతారు. ఇదే బిలంలో మునుల శిష్యుడైన రెండవ ఋషి కళ్యాణస్వామి ఇక్కడే జీవసమాధి చెందారు. దీంతో సమీప బందార్లపల్లె గ్రామప్రజలు కళ్యాణస్వామిని తమ ఇంటి దైవంగా ఇప్పటికీ ఆరాధిస్తున్నారు. గ్రామంలో నివసించే ప్రజలు ఎక్కువగా తమ పిల్లల పేర్లను సైతం కళ్యాణస్వామి పేరు వచ్చే విధంగా పెట్టుకుంటూ స్వామి పై తమకున్న భక్తిని చాటుకుంటున్నారు. మహిమాన్వితమైన నేలబిలం మల్లేశ్వరస్వామిని కార్తీక మాసంలో దర్శించి ఈ బిలంలోని నీటిని తలపై చల్లుకుంటే సకలపాపాలు హరించి పునీతులవుతారని భక్తుల నమ్మకం.

**కడ సోమవారానికి ఏర్పాట్లు:-** ఇటీవలే దాతల సహకారంతో ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఆలయ కమిటీ 11న కార్తీక కడ సోమవారానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులకు అన్నదానం చేపట్టనున్నారు. కడ సోమవారం తిరునాల పురష్కరించుకొని తాడిపత్రి ఆర్‌టిసి డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## సంగమేశ్వరంలో ప్రత్యేక పూజలు





**కొత్తపల్లి, డిశంబర్9, ప్రభాతవార్త :** సప్తనదుల సంగమేశ్వర క్షేత్రంలో కార్తికమాసం సందర్భంగా శనివారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ వేపదారు శివలింగానికి సప్తనదీజలాలతో జలాభిషేకము, కుంకుమార్చన, రుద్రాభిషేకం, వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి పుష్పా అలంకరణ చేశారు. కార్తికమాసం చివరి శనివారం కావడంతో భక్తులు సుదూర ప్రాంతాల నుంచి సంగమేశ్వరానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు సప్తనది జలాలలో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని కాయ, కర్పూరము సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు

## 96 మంది ఎస్సీరైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ

**- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**కోడుమూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో శనివారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ 96 మందికి భూహక్కు పత్రాలను అందజేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ జన్మదిన వేడుకలను వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలోనే రైతులకు అనేక ప్రయోజనాలను కల్పించడం జరిగిందన్నారు. వర్కూరు గ్రామంలో అసైన్డు భూములను పొంది వాటిని అనుభవంలో ఉంచుకొని సాగు చేసుకుంటున్న రైతులకు నేడు వాటికి సర్వహక్కులను కల్పించామని చెప్పారు. రాష్ట్రంలో అమలుపర్చిన భూహక్కు చట్టం ద్వారా రైతులకు అందరికీ భవిష్యత్‌లో కూడా భూసమస్యలు రాకుండా చేశారన్నారు. జగనన్నతోనే రాష్ట్రంలో నేడు అన్ని రంగాలు ఎంతో అభివృద్ధి సాధించాయని, అందుకే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని ధీమావ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలంతా ఆకర్షితులవుతున్నారని, వారి ఆదరాభిమానాలే మళ్లీ వైసీపీ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ జయ్యన్న, విర్వోలు జయరాముడు, పరమేష్, సత్యరాజు, మహేష్, విశ్వనా సా ్ధనిక వైసీపీ నాయకులు సత్యారెడ్డి, పాపిరెడ్డి, అయ్యన్న, లాయర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు ప్రచురణ చేయండి



**నంద్యాల క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** పత్రిక విలువలను కాపాడండి, వాస్తవాలు ప్రచురణ చేయండని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ (ఆంధ్రజ్యోతి, ఈనాడు కాదు) వాహనం నడపాలంటే వణుకు అంటూ వార్తలు రాయడం వాస్తవం లేదని అవి అవాస్తవాలని ఎస్పీ తీవ్రంగా ఖండించారు. ట్రాఫిక్ నియంత్రణ కొరకు అనునిత్యం పోలీసులు శ్రమిస్తున్నారన్నారు. పట్టణంలో తోపుడు బండ్లు రోడ్డుకు అడ్డంగా పెట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగించేవారికి కౌన్సిలింగ్ చేస్తున్నామని కౌన్సిలింగ్‌చేసినా పెడచెవిన పెట్టిన వారికి 45 మందికి నోటీసులు ఇవ్వడంతో పాటు 60 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కళాశాల ప్రాంతాల్లో సివిల్ పోలీసులను విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు, మైనర్లకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఓవర్‌లోడ్ ఆటోలపై కేసులు నమోదుచేసి ఆర్టీఓ వద్దకు పంపడం జరుగుతుందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని బారీశబ్దంతో ప్రయాణించే వాహనాల నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు 60 వాహనాలు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. పద్మావతీనగర్ రోడ్డునందు నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా మున్సిపల్ ఆఫీసు, టెక్కె, మొదలగు ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు.

## రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

**:- నేమకల్ గ్రామ పంచాయతీకి అభివృద్ధి,సంక్షేమ పథకాల ద్వారా రూ.27కోట్ల10లక్షలు లబ్ధి**
**:- మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండలం నేమకల్లు గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు మంత్రికి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. నూతన గ్రామ సచివాలయాన్ని మంత్రి జయరాం, సర్పంచ్ ప్రేమ్‌కుమార్ రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ దేశానికే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఆదర్శమని కొనియాడారు. గతంలో ఏదైన సర్టిఫికేట్ కావాలంటే మండల కేంద్రానికి వెళ్లి కార్యాలయాల చుట్టూ తిరిగి అధికారులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. ప్రస్తుతం గ్రామస్థాయిలోనే 10మంది శాశ్వత ఉద్యోగులను నియమించి రేషన్, పింఛన్ కావాలన్నా ప్రతిఒక్క పని 534సేవలను గ్రామసచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల గడప దగ్గరకే సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం మంత్రి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా పర్యటిస్తూ రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధారణ పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో ఏఏ వర్గాలకు అందుతున్నాయా..లేదా..అన్న అంశంపై మంత్రి ఆరాతీసి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.27కోట్ల10లక్షలు అర్హులైన వారికి లబ్దిచేకూరిందన్నారు. రూ.20లక్షల వ్యయంతో నూతన సిసిరోడ్ల నిర్మాణం కొరకు భూమిపూజ చేసి పనులను మంత్రి ప్రారంభించారు. అలాగే రూ.30లక్షల వ్యయంతో గ్రామంలో మౌలిక సదుపాయాలు కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, ఆలూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య, నాయకులు వీరాంజనేయులు, నాగరాజు, జెసిఎస్ కన్వీనర్ గురునాథ్, గ్రామ నాయకులు డీలర్ లక్ష్మన్న, హొళగుంద నాయకులు ఇంగళదహాల్ మల్లికార్జున అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ పాలన

**- మంచి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి**
**- సంక్షమ పథకాలపై టిడిపి నాయకుల తప్పుడు ప్రచారాలు**



**నంద్యాల క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పాలన నడుస్తుందని అభివృద్ధేధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం 21 వార్డు నందు వార్డు అనిల్ అమృత్‌రాజు, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు సునీత అమృతరాజు అధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 191వ రోజుకు చేరుకుంది. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలో ఎక్కడి వెళ్లినా వైసీపీ పాలన అద్భుతంగా ఉందని హార్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మరిన్ని సౌకర్యాలు దగ్గరకు చేరేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. ముందుగా సమస్యలు ఉన్నవారిని అడిగి తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కారమార్గం చూపారు. ప్రభుత్వాలు మారినా పేదల తలరాతలు ఏవరు మార్చలేదని ఒక్క వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమయిందన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతిసంక్షేమ పథకాలు ప్రజల గడపవద్దకే దరిచేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదే అన్నారు. చంద్రబాబువి బూటకాల రాజకీయమని తప్పుడు మేనిఫెస్టో పెట్టి ప్రజలను మరోసారి మోసంచేయడానికి పూనుకున్నారని ఆయన మేనిఫెస్టోను నమ్మవద్దని హితవు పలికారు. వైసీపీ ప్రభుత్వంపై తెదేపా నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాటిని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమాజసేవకే అంకితమయిన వైయస్‌ఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలన్నారు.

## రానున్న రోజుల్లో తెదేపా అధికారంలోకి వస్తుంది : కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

**- వెల్దుర్తిలో పర్యటించిన మాజీ కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి**



**వెల్దుర్తి, డిసెంబర్9, ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో తెదేపా అధికారంలోకి వస్తుందని మాజీ కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. వెల్దుర్తిలో శనివారం పర్యటించిన ఆయన ముందుగా హైవేలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, హనుమాన్‌వ్రతం, హోమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డికి శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. పట్టణంలోని విద్యానగర్‌లో తెదేపా నాయకులు ఎరుకలచెరువు శివ నూతన గృహప్రవేశానికి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి జిల్లా తెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాం గౌడ్. నాయకులతో కలిసి హాజర య్యారు. అనంతరం తెదేపా కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ప్రతిపక్షాలపై చేస్తున్న పనులు ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.

## దేవనకొండలో ప్రబలిన అతిసార

**:- కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి ఇద్దరు తరలింపు**



**దేవనకొండ, డిసెంబరు 9, ప్రభాతవార్త** మండల కేంద్రమైన దేవనకొండలో అతిసార ప్రబలడంతో 8మంది అస్వస్థతకు గురయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. గ్రామంలోని పాత మార్కెట్ కాలనీకి చెందిన బాలరంగడు, భూలక్ష్మీ, మస్తాన్‌వలి, మహబూబ్, నబీరసూల్, ప్రవీణ్, నరసప్ప, సుశాంత్‌లు వాంతులు, విరేచనాలకు గురి కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమించడంతో బాలరంగడు, భూలక్ష్మిలను మెరుగైన వైద్యచికిత్స కోసం అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ కాలనీలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు కలుషితం కావడంతో అతిసార ప్రబలినట్లు ఆ కాలనీవాసులు తెలిపారు. ప్రబలిన అతిసార గురించి ప్రాథమిక వైద్యాధికారి విజయభాస్కర్‌ను ప్రశ్నించగా వ్యాధి ప్రబలిన వారికి వైద్య చికిత్సలు అందించామని



ఇద్దరి వ్యక్తులను కర్నూలు ఆసుపత్రికి రెఫర్ చేశామన్నారు. మంచినీటి పైప్‌లైన్ లీకేజీ వల్ల నీరు కలుషి తమైందని సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు తక్షణమే మంచినీరు కలుషితం కాకుండ చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు కోరారు.

## జీఓ నం.512ను వెంటనే ఉపసంహారించుకోవాలి

**-టిడిపి పార్టీమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు**



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనానుభవం, అవగాహ నరాహిత్యం కారణంగా తన పిచ్చిచెష్టలతో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు రాష్ట్రంలో పిచ్చి తుగ్లక్ పాలనను తనపింప చేస్తున్నారని అరిపోయే దీపానికి వెలుతురు ఎక్కువ అన్నట్లు మూడు నెలల నుండి జగన్ పిచ్చి పిచ్చి జీవోలు తెస్తున్నారని రిజిస్ట్రేషన్ విధానంలో 2.0 విధానాన్ని తీసుకువచ్చారని ప్రస్తుతం రాష్ట్ర తీసుకొచ్చిన జీఓ నం.512 ఇందుకు నిదర్శనమని ప్రముఖ న్యాయవాది, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు పేర్కొన్నారు. ఇటు న్యాయవ్యవస్థను అటు రెవిన్యూ వ్యవస్థను అయోమయానికి గురిచేసే 512 జీఓను ప్రభుత్వం వెంటనే ఉపసంహారించు కోవాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పత్రికలవారితో మాట్లాడుతూ సివిల్ ప్రొసిడింగ్స్ కోర్సు చదివినటువంటి న్యాయవాదులే భూ వివాదాలను పరిస్కరించేందుకు సంవత్సరాలు పడుతుందని న్యాయవ్యవస్థకు ఉన్న అధికారులను హరించేవిధంగా భూ వివిదాలకు సంబంధించిన సివిల్‌కేసులన్నింటిని రెవిన్యూ పరిధిలోకి తీసుకువచ్చి వీలుకల్పిస్తు ఈ జిఓ 512 వల్ల ఇప్పటికే పనివత్తిడితో సతమతమవుతున్న రెవిన్యూ పరిధిలోని కలెక్టరు, జాయింట్ కలెక్టరు, ఆర్డీఓ, ఎమ్మార్వోలు సమయభావంతో రెవిన్యూశాఖ పరిధిలోని ఎన్నో సమస్యలు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఈభూ వివాదాల సమస్య పరిష్కారాన్ని కేవలం న్యాయవ్యవస్థ ద్వారానే పరిష్కరించేవిధంగా ఒత్తిడితీసు కొని వచ్చేందుకు రాష్ట్రంలోని మేధావులు, విద్యావంతులు ప్రజానీకం, విద్యార్థులు, న్యాయవాదులు చేస్తున్న ఈ పోరాటానికి మద్దతుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నటువంటి ఈచీకటి జీఓను రద్దుచేసేంతవరకు పోరాడాలని పిలుపునిస్తున్నట్లు తెలిపారు.

## ఉద్యోగుల వ్యతిరేక విధానాలు అవలంబిస్తే తెలంగాణ గతే




**కర్నూలు విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు రావాల్సిన ఆర్థిక బకాయిలు సుమారు రూ.30 వేల కోట్లు తక్షణమే విడుదల చేయకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేకవిధానాలు కొనసాగిస్తే తెలంగాణ ప్రభుత్వానికి పట్టిన గతే ఆంధ్రప్రదేశ్‌లో పట్టిస్తామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న పేర్కొన్నారు. శనివారం నగరంలోని సలాంఖాన్ ఎస్టీయు భవన్‌లో జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు గోకారి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హెచ్ తిమ్మన్న, పశ్చిమరాయలసీమ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయు పూర్వ అధ్యక్షులు సన్‌మూర్తి, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గాజుల నాగేశ్వర్‌రావు, సి నాగరాజు,ప్రసన్నరాజు, జిల్లా కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ ఎం దేవదాసు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు రావాల్సిన ఆర్థికబకాయిలు సుమారు 30 వేలు కోట్ల రూపాయలు గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే వాటిని చెల్లించే ఏర్పాట్లు చేయకపోతే దాని ఫలితం వచ్చే సాధారణ ఎన్నికల్లో చూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికల్లో సిపిఎస్‌ను రద్దుచేస్తామని, పాత పెన్షన్ పునరుద్దరిస్తామని ఇచ్చిన హామి నేరవేర్చక జిపిఎస్ పేరుతో కొత్త నాటకానికి తెరతీయడం నమ్మకద్రోహమేనని ఇచ్చిన హామిని నేరవేర్చకపోతే అధికారంలో కొనసాగే అర్హత కోల్పోతారని విమర్శించారు. జాతీయ విద్యావిధానం పేరుతో రాష్ట్రంలో పాఠశాల విద్యను చిన్నభిన్నం చేశారని జిఓ నం.117ను రద్దుచేసే వరకు పోరాడుతామని తెలిపారు. ప్రతినెల ఒకటవతేదిన జీతాలు చెల్లించలేని దౌర్భాగ్యస్థితులకు ప్రభుత్వం పడిపోయిందని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంఘాలన్ని ఐక్యవేదిక మీదకు తీసుకువచ్చి ఉమ్మడి ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వంపై తిరుగుబాటు దండయాత్ర ఇప్పుడే మొదలైందని హెచ్చరించారు.

## బాక్సింగ్ క్రీడలో ముందుకు దూసుకెళ్తున్న - ఇరగదిండ్ల యుగందర్



**ఆత్మకూరు డిసెంబర్9,ప్రభాతవార్త:** చదువుతోపాటు క్రీడలో ఎంతో ఉత్సహంను అందించే విదంగా తల్లిదండ్రులు ముందుండాలని బాక్సింగ్‌లో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన యుగందర్ తల్లిదండ్రులు చిన్న ఓబులేసు, సాలమ్మ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిపాల్ హైస్కూలులో 6వ తరగతి చదువుతున్న ఇరగదిండ్ల యుగందర్ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ క్రీడలో ముందుకు వెళ్తున్నారని గుర్తు చేశారు. నేడు విజయనగరంలో జరిగే జాతీయ బాక్సింగ్ క్రీడలో ఎంపిక కావడం మంచి శుభపరిణామన్నారు. క్రీడాకారులకు ఎంతో ఉత్సహంగా అని విదాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న వైసిపి యువ నాయకులు 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్‌చౌదరి ప్రత్యేకంగా యుగందర్‌ను అభినందించడం జరిగింది. క్రీడలో ఉత్సహంగా ముందుకు వెళ్తున్న యుగందర్‌కు పట్టణ ప్రజలు, ప్రముఖ రాజకీయాలు ప్రతి ఒక్కరు అభినందనలు తెలియజేయడంతో వారికి పేరు పేరున ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.

## గడివేముల పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌ఓ



**గడివేముల, డిసెంబర్09, ప్రభాతవార్త;** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని నంద్యాల డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు. శనివారం మండలకేంద్రమైన గడివేములలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను, ల్యాబ్‌ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజ్‌కుమార్, ల్యాబ్‌టెక్నీషియన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైస్‌యస్ భారతీ జన్మదిన వేడుకలు



**నంద్యాల క్రైం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైయస్ భారతీరెడ్డి పుట్టిన రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. జగన్‌రెడ్డి అభిమానులు, కార్యకర్తలు పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్‌చేసి తీపిచేసుకున్నారు. నంద్యాల్లో మున్సిపల్ ఛైర్మన్, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృత్‌రాజు, కౌన్సిలర్లు, ఏపీఎస్పీడిసిఎల్ శశికళారెడ్డిలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే చేతులమీదుగా కేక్ కట్‌చేశారు. అటుపిమ్మట మహిళా నాయకులకు నోరుతీపి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైయస్ భారతీ పుట్టిన రోజు వేడుకలు మహిళలు జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఇలాగే ప్రతిపుట్టిన రోజు ఆమె జన్మదిన వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాజేంద్రన్ ఆశయాల కోసం పోరాడుదాం - జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు




బేతంచెర్ల, డిసెంబర్9, ప్రభాతవార్త: కమ్యూనిస్ట్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, కేరళ సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రణం రాజేంద్రన్(73)ఆశయాల కోసం ప్రతిఒక్కరు పనిచేయాలని నంద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. రాజేంద్రన్ గుండెపోటుతో మృతి చెందడతో స్థానిక పాతబస్టాండ్ నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలలువేసి కొవ్వొత్తులు వెలగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు మోట రాముడులు మాట్లాడుతూ రాజేంద్రన్ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌లతోపాటు సీపీఐ జాతీయ కార్యవర్గంలో పనిచేసి ఎన్నో కార్మిక చట్టాలను సాధించడంలో కీలకపాత్ర వహించారని కొనియాడారు. ఆయన పేదల కోసం ఎన్నో పోరాటాలు చేశారని అలాంటి వ్యక్తి అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం దేశంలోని యావత్ కార్మిక, పేద ప్రజలు, యువతకు తీరనిలోటని వారన్నారు. రాజేంద్రన్ కలలుకన్న ఆశయాల కోసం ఉద్యమిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దస్తగిరి, ఉదయ్, తిరుమలేష్, భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఈప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం

**- నాలుగున్నర సంవత్సరాల్లో ఒక డీఎస్సీ లేదు...**

**- కోట్ల రూపాయల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు...-ఏపీటీఎఫ్**



**నంద్యాల విద్య, డిసెంబరు 09, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా విఫలమైందని విలీనం పేరుతో 3,4,5తరగతులను హైస్కూళ్లల్లో ఏర్పాటు చేయడంతో ప్రాథమిక విద్యారంగం పతనావస్థకు చేరుకుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలంటూ ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు భూమా చెంచిరెడ్డి, రఘురామయ్య, బాలనాగిరెడ్డి, కృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఒక కళాశాలలో ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్‌ను జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పూర్తిగా ప్రయోగాలకే పరిమితమైందని బోధనేతర పనులు తప్ప బోధన కార్య క్రమాలకు సమయమే లేకుండా పోయిందని విమర్శించారు. కోట్లాది రూపాయల బకాయిలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని వారు ప్రశ్నించారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఒక్క డీఎస్సీని కూడా నిర్వహించకుండా విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అనంతరం జిల్లా కమిటీ ఎన్నికలను నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా రంగనాయకులు, విశ్వనాధరెడ్డి, అధ్యక్షులుగా రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా వీరేశ్వరరెడ్డి, హరినాథ్‌గౌడ్, దస్తగిరి బాషా, శైలజ, మధు, హుస్సేనయ్య, ప్రధాన కార్యదర్శిగా కేవీ.శివయ్య, కార్యదర్శులుగా కృష్ణమోహన్, హుసేన్ అలీ, రమేష్‌బాబు, తిమ్మారెడ్డి, రాములమ్మ, రాజకుమార్, తదితర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## చదరంగం క్రీడలు మేధస్సును పెంచుతాయి

**- జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం**



**నంద్యాల టెక్కె, డిసెంబరు 09, ప్రభాతవార్త:** చదరంగం క్రీడ మేధస్సును పెంచుతుందని చిన్నతనం నుండే చదువుతోపాటు క్రీడల పట్ల విద్యారుల్లో ఆసక్తి పెరగాలంటే వారిలో ప్రావీణ్యతను పెంచేందుకు ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని చదరంగం పోటీల క్రీడా జిల్లా అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.గుర్రాల రవికష్ణ పేర్కొన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో రోటరీ పాఠశాలలో జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ సుబ్బయ్య, రాష్ట్ర చెస్ సంఘం జాయింట్ సెక్రటరీ రామసుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా చదువుల్లో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి విజయవాడ, తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో పాల్గొనే జట్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈపోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 150మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## కురువలకు ఎన్నికలలో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**-8ఎమ్మెల్యేలు, 2ఎంపీలు, 4 ఎమ్మెల్సీలు ఇవ్వాలని డిమాండ్**



**గోనెగండ్ల డిశంబరు 9 ప్రభాతవార్త :** కురువలకు అన్ని రాజకీయ పార్టీలు వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు, కురువ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ కురువ సాధికారిక కమిటీ జిల్లా కన్వీనర్ వెంకటరాముడు అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో కురువ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో అత్యధికంగా జనాభా కలిగిన కురువలకు అన్ని రాజకీయ పార్టీలు తగిన రాజకీయ ప్రాధాన్యత ను కల్పించాలని కోరారు. 8ఎమ్మెల్యే టికెట్‌లు, 2 ఎంపీ స్థానాలు, 4 ఎమ్మెల్సీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న మదనపల్లి లో ఏపీ కురువ సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంనకు దేశంలోని పలు రాష్ట్రల నుంచి ముఖ్యనాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కురువలు విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వాల్ పోస్టల్స్‌ను విడుదల చేశారు. ఈకార్యమ్రంలో కురువ యువజన సంఘం జిల్లా కార్యదర్శి బీరప్ప, సీనియర్ నాయకులు పిల్లిగుండ్ల జయరాముడు, నరసింహులు, రంగన్న, మహేష్, రాము. పాల్గొన్నారు.

## మాదాసి కురువ,మాదారి కురువల కార్తీక వనభోజన కార్యక్రమం

**పత్తికొండ, డిసెంబర్9, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని హోసూరు యోగ లక్ష్మినరసింహస్వామి తోటలో మాదాసి కురువ, మాదారి కురువల కార్తీక వనభోజన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందుపురం ఎంపి గోరంట్ల మాధవ్, బళ్లారి శశికళ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక వనభోజన కార్యక్రమంలో మాదాసి కురువ, మాదారి కురువలు మంచి చదువులు చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని వారు ఆకాక్షించారు. అలాగే ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నతస్థితికి చేరుకోవాలని కురువలందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మాదాసి కురువ, మాదారి కురువ నాయకులు నాగభూషణ్, మంకి లక్ష్మన్న, బొంబాయి శ్రీను, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## రేపు ఏడూర్ల గవిలో విశేష పూజలు



**గడివేముల, డిసెంబర్09, ప్రభాతవార్త;** మండలంలోని పైడగుల గ్రామ చేరువలో గల ఎరమలకొండల్లో ఉన్న ఏడూర్ల గుహలో వెలిసిన గంగా ఉమాసమేత సర్వేశ్వరస్వామి వారికి కార్తీకమాసం చివరి సోమవారం ఉదయం అర్చనలు, పచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు రుషికేశ్ కాశీనాథ్‌స్వామి తెలిపారు. వచ్చిన భక్తులకు రేగటి శ్రీదేవి పైభోగుల రమణయ్య గని ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు, అన్నదాన ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు విరివిగా పాల్గొని గంగా ఉమాసమేత సర్వేశ్వరస్వామి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి




**నంద్యాల, డిసెంబరు 09, ప్రభాతవార్త:** దివ్యాంగులు సమాజంలో భాగమని వారు కూడా నేడు ఉన్నతస్థాయిలో ఉన్నతపదవుల్లో ఉన్నారని సమాజంలో చిన్న చూపు చూడడం తగదని టీడీపీ నాయకుడు, మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డితోపాటు రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మెన్ దస్తగిరి, పడకండ్ల సుబ్రహ్మణ్యం, ఆకుమళ్ల రహీం, హనీఫ్, రసూల్, ఫయాజ్, వెంకటసుబ్బయ్య, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దివ్యాంగులకు బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలుగడ్డ..ఉల్లిగడ్డకు..తేడా తెలియని ముఖ్యమంత్రి పాలనలో సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడడం వృధా..!

**ఆదోని రూరల్, డిసెంబరు 9, ప్రభాతవార్త :** ఆలుగడ్డ..ఉల్లిగడ్డకు..తేడా తెలియని ముఖ్యమంత్రి పాలనలో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ గురించి మాట్లాడడం వృధా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం మహమ్మద్ నూర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు గోవిందా..గోవిందా..అయ్యిందని ఎద్దేవ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవడంతో ప్రజలు తాగు, సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రాజెక్టు రెండోగేటు నీటిలో కొట్టుకుపోవడంతో రెండు టిఎంసిల నీరు సముద్రం పాలైందన్నారు. మూడో గేటు కొట్టుకుని పోయి ఏడాదిన్నర కాలం కావస్తున్నా నేటికీ మరమత్తులకు నోచుకోవడం లేదన్నారు. ఇది ప్రభుత్వ అసమర్ధతకు మచ్చుతునక అన్నారు. వీటికి నైతిక భాద్యత వహిస్తూ నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు రాజీనామా చేయాలన్నారు. నీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమత్తులు చేపట్టని కారణంగా రాష్ట్రంలో నీటి ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని మండిపడ్డారు. ఆలుగడ్డకి..ఉల్లిగడ్డకి తేడా తెలియని సిఎం మనల్ని పాలిస్తున్నారని ఇలాంటి వారిని ఇంటికి సాగనంపాలన్నారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**హొళగుంద, డిసెంబరు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాల ధరించిన మంజుస్వామి, అయ్యప్ప మాల ధరించిన స్వాములు ప్రత్యేకంగా మాలధారణ చేపట్టి శనివారం పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది 108రోజులు మాల వేసి శబరిమలకు వెళ్లి అయ్యప్పను దర్శించుకుంటున్నామని అయ్యప్ప స్వాములు తెలిపారు. అయ్యప్ప స్వాములంతా కలిసి అయ్యప్ప స్వామి దేవాలయంలో పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. శబరిమలకు బయలుదేరి అక్కడ స్వామి వారిని దర్శించి అయ్యప్ప మాల విసర్జన గావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు పంపన్నస్వామి, మహాదేవస్వామి, వెంకటస్వామి, గురుస్వామి, సాయి స్వామి, చిన్నారి వైష్ణవి స్వామితో కలిసి మొత్తం 24మంది శబరియాత్రకు బయలుదేరుతున్నట్లు తెలిపారు.

## 25న గ్రామాలకు అయోధ్య అక్షితల వితరణ

**బనగానపల్లె, డిసెంబర్9, ప్రభాతవార్త:** ఈనెల 25వ తేదిన మండలంలోని పలు గ్రామాలకు అయోధ్య రామమందిరం అక్షితలను పంపనున్నట్లు భజరంగ్‌దళ్ జిల్లా కోకన్వీనర్ పోలిపల్లి సందీప్, బనగానపల్లె ప్రఖండ గెలగాని ఓబులరెడ్డి, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మరియు న్యాయవాది మాధవరెడ్డి, రాష్ట్రీయ స్వయంసేవక్‌ఖండ్ జగన్నాథరెడ్డి, పినాకపానిలు తెలిపారు. శనివారం బనగానపల్లె పట్టణంలోని చింతమానుమఠం నందు 25 గ్రామ పంచాయతీల నుండి వచ్చిన కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య రామమందిరానికి చెందిన అక్షితలలు త్వరలో బనగానపల్లెకు చేరుకుంటాయని ఈనెల 25వ తేది ఉదయం 10గంటలకు దేవాలయ కేంద్రంగా అక్షితల వితరణ జరుగుతుందని తెలిపారు. జనసంపర్క్ అభియాన్ తరుపున గ్రామాల్లో చేయాల్సిన పనులను వివరించారు. అయోధ్య రామమందిర చరిత్ర ప్రజలకు చేరువగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ సహాకార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వీరయ్య యాదవ్, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు దొంతా వెంకటేశ్వర్లు, సమరసత సేవా ఫౌండేషన్‌కార్యకర్తలు నాగ మల్లారెడ్డి, శంకరయ్య, శివరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శివన్న, 25 గ్రామాలకు చెందిన 50 మంది కార్యకర్తలు, పలు గ్రామాలకు చెందిన హిందు బంధువులు పాల్గొన్నారు.

## ఆయాను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఆదోనిలీగల్, డిసెంబర్09, ప్రభాతవార్త;** మండలంలోని జాలమంచి గ్రామంలో అంగన్‌వాడీ ఆయా ప్రమీలపై అంగనన్‌ఆడీ టీచర్ హైమావతి, ఆమె కుమార్తె శిరీష దాడి చేశారు. దాడికి గురైన ప్రమీల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.జగన్, నియోజకవర్గ, పట్టణ నాయకుడు మణికంఠలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా ప్రమీల వంట చేసేటప్పుడు టీచర్ కుమార్తె, శిరీష స్టోర్ రూమ్ బీగాలు అడుగగా తొందరగా ఇవ్వలేనందుకు దుర్భాషలాడుతూ ఆమెపై దాడి చేయడం జరిగిందన్నారు. శిరీష తల్లి టీచర్ ఇద్దరిపై దాడి చేశారన్నారు. ఇలాంటివి పునరావృత్తంగాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధిఆరులకు తెలియజేశామన్నారు. అలాగే పోలీసులకు తెలియజేస్తామన్నారు. తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజయ్, మన్మోహన్, కో-ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు ఒత్తాసు పలుకుతున్న బీజేపీ ప్రభుత్వం



**పత్తికొండ, డిసెంబర్9, ప్రభాతవార్త:** దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఒత్తాసు పలుకుతుందని ఆల్ ఇండియాన్ కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు ఆవుల వెంకయ్య ఆరోపించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని కార్పొరేట్‌శక్తులకు ఒత్తాసు పలుకుతున్నయన్నారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏమాత్రం పట్టించుకోకపోవడం మూడు వ్యవసాయ నల్లచట్టాలను తీసుకుని వచ్చి రైతులను మోసం చేసేందుకు పూనుకోవడం జరిగిందన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిలపక్ష రైతు సంఘం నేతృత్వంలో చేపట్టిన సుదీర్ఘ పోరాటంలో 750 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను బిగించాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఈ చట్టాలను రైతులు వ్యతిరేకిస్తుంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం రైతుల మోటర్లకు స్మార్ట్ మీటర్లను బిగించే కార్యక్రమాన్ని చేపట్టారని ఇది ఎంత తగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఆంధ్రప్రదేశ్ చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం, జిల్లా మాజీ కార్యదర్శి బీమలింగప్ప, జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, కారన్న తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**హొళగుంద, డిసెంబరు 9, ప్రభాతవార్త :** జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్రంలో సుపరిపాలన, అన్ని వర్గాల సంక్షేమం, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కొత్త కాపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎల్లార్తి గ్రామానికి విచ్చేసిన మధుసూదన్‌రెడ్డిని మండల వైకాపా సీనియర్ నాయకులు నర్సారెడ్డి తదితర కార్యకర్తలు పూలమాల, శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలోని వరసిద్ధి వినాయక దేవాలయంలో ఆయన ముఖ్యమంత్రి జగన్ సతీమణి భారతి పుట్టినరోజు వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆ తర్వాత విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సిఎంగా మరోసారి జగన్ ఉండాలని కోరుకుంటున్నారన్నారు. నాలుగున్నరేళ్లలో అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడికి భరోసా చేకూరిందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ పాలన

**(మొదటి పేజీ తరువాయి)** మంచికి మంచి చేదును చేదుగా చూడాలని మేలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రం, దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేశారని ప్రజలు గుర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మాబున్నిసా, వైస్ ఛైర్మన్ పాంషావలి, పున్నాశేషయ్య, జాకీర్ వుసేన్, అపోలోడైరెక్టరు సుబ్బరాయుడు, కౌన్సిలర్‌లు కృష్ణమోహన్, షాదిక్ బాష, పార్థుడు, రహంతుల్లా, కిరణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, అంజి, రామచంద్రుడు, మాబాష, అప్పన్న, వైసీపీ నాయకులు బత్తుల శేషగిరి, వర్ధశెట్టి రాజారాం, సుబ్బరాయుడు, శేషక్క, సూరి, భాస్కర్, చెరుకు మహేష్, కాశీ, రవి, దేవి, రెవిన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్ల పాల్గొన్నారు.

## వాస్తవాలు ప్రచురణ చేయండి

**(మొదటి పేజీ తరువాయి)** బ్యాంకులు, హోటళ్లు, షాపింగ్‌మహాళ్లు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోమని యాజమాన్యం వాచ్‌మెన్ల నియమించి క్రమపద్ధతిలో వాహనాలు నిలుపుకోవాలని సూచించామన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే వారు హెల్మెంట్ ధరించాలి. కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్టుపెట్టుకొని ప్రయాణించాలని సూచించారు. నంద్యాల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ప్రొజెక్టర్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణపై లఘుచిత్రాలను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను ఉల్లఘించడం వల్ల జరిగే నష్టాలను తెలియజేయడం జరుగుతుందన్నారు.

## రైతులు పంట నమోదు చేసుకోవాలి - ఏవో



**కొలిమిగుండ్ల, డిసెంబర్9,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పంటనమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.జ్యోతి వెల్లడించారు.శనివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో రబీ సీజన్‌గా పప్పుశనగ,వరి తదితర పంటలను సాగుచేశారని పంటలు సాగుచేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు.పంట నమోదు చేసుకున్న రైతులు ఈకేవైసీని సైతం పూర్తి చేసుకోవాలని సూచించారు.మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతుభరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంటనమోదు,ఈకేవైసీని పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.పంటనమోదు చేసుకోని రైతులు ప్రభుత్వ పథకాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రతి రైతు తప్పనిసరిగా తాము సాగుచేసిన పంటలను పంటనమోదు చేసుకోవాలన్నారు.

## జనసేన పార్టీలో కొనసాగుతున్న చేరికలు



**ఆళ్లగడ్డ, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం రుద్రవరంకు చెందిన 70 కుటుంబాలు స్వచ్ఛందంగా జనసేపార్టీలో చేరారు. వీరిని తాలూక జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర ్భంగా నాగలింగమయ్యగౌడ్, చంటి, బన్ని,ఉశేన్‌బాష, సురేష్, నరసింహా, జాకీర్, నరేష్, ఉశేని, బాలస్వామి, ఓబయ్య, నవీన్, అహమ్మద్, ఇలియాస్, రాజు, సూరి, విజయ్, శివ, భార్గవ్, చైతన్య, వెంకటసుబ్బయ్య, జనార్థన్, చౌడయ్యలు మాట్లాడుతూ జనసేన పార్టీ విధి విధానాలకు అకర్శితులమై జనసేన పార్టీలో చేరామన్నారు. అనంతరం ఆళ్లగడ్డ తాలుక నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ప్రతివిషయంలో అండగా నేనుంటానన్నారు. కార్యకర్తలందరు జనసేనపార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, ఇరిగెల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్‌ఈజిఎస్ పనులపై గ్రామసభ



**మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్‌ఆర్‌ఈజిఎస్,పంచాయతీరాజ్ శాఖలో జరిగిన పనులపై మండల శనివారం డిఆర్‌పి(డిస్ట్రిక్ట్ రీసోర్స్ పర స్న్) సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఉపాధి పనులు,కూలీల చెల్లింపులు, సామాజిక పింఛన్లు,ప్రభుత్వ గృహాల నిర్మాణం,ప్రభుత్వ భవనాల నిర్మాణం తదితర అంశాలపై ఈ గ్రామసభలో చర్చించారు.ప్రతిపనికి లెక్కలు తప్పకుండా ఉండాలన్నారు.ఏవయినా తవకతవకలు ఉంటే ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు.ఈ పనులపై ఎటువంటి అనుమానం ఉన్నా గ్రామ ప్రజలు మా దృష్టికి తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈసి(ఇంజనీరింగ్ కన స్లెటెంట్) శ్రీనివాసులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్ కుమార్,టిఏ మరుధ్వతి,ఎఫ్‌ఏ రాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పవమానాచారి మృతదేహానికి శ్రీనివాస్‌రెడ్డి నివాళులు



**మంత్రాలయం,డిసెంబర్ 9,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి మఠం పూజారి పవమానాచారి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి శనివారం పవమానాచారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అదేవిధంగా మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు,ఎస్‌సిసెల్ నాయకులు రవి తల్లికూడా అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.వీరివెంట టిడిపి నాయకులు ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ఆదోని రూరల్,డిసెంబరు 9,ప్రభాతవార్త :** జాతీయ కాంగ్రెస్ పార్టీ పూర్వ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంఠప్ప,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,సీనియర్ నాయకులు సాయినాథ్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు నూర్ అహ్మద్,యువ నాయకులు శ్రీనిత్‌లు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సోనియాగాంధీ పదవులు ఆశించేవారు కాదని దేశ ప్రధాని అయ్యే అవకాశం ఉన్నా ఇతరులకు అవకాశం కల్పించిన ధీరోత్తమురాలు, త్యాగమూర్తి అని కొనియాడారు. ఏపిలో కూడా పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని ఇందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని నీలకంఠప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకుడు జయరాం,కెకెసి జిల్లా నాయకుడు ఇర్ఫాన్,మద్దిలేటి,గోవిందు,రామన్నయాదవ్, షేక్షావలి,హుస్సేన్,లక్ష్మన్న,నాగేష్,రాము తదితరులున్నారు.

## అదనపు గదులకు భూమిపూజ



**పెద్దకడబూరు,డిసెంబర్ 9,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో రూ.32 లక్షలతో నిర్మాణంచేపట్టే అదనపు గదుల నిర్మాణానికి వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి,ఎంపిపి శ్రీవిద్య,మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి,రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి,సచివాలయం జెఎసి కన్వీనర్ జయంద్రారెడ్డిలు శనివారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్‌సి కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించేందుకు ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి సహకారంతో అదనపుగదుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.రోగులకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామాంజినేయులు,చంద్రశేఖర్ ఆచారి,ముక్కరన్న,జాన్‌మూకయ్య,అర్లప్ప,పూజరి ఈరన్న,వైద్య సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

## 2024లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



**హొళగుంద,డిసెంబరు 9,ప్రభాతవార్త :** సోనియాగాంధీ నాయకత్వంలో 2024ఎన్నికల్లో కేంద్రం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అఖిల భారత మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 77వ జన్మదినం ఘనంగా నిర్వహించారు. నాయకులు,కార్యకర్తల మధ్య కేక్‌కట్ చేసి అందిరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. సోనియాగాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరసప్ప,బోయ సిద్దప్ప,బోయ రాము,బోయ సుధాకర్, చాకలి సిద్దప్ప,కురువ నాగప్ప,కరడి పంప,కరిడి వెంకటేష్,బెనకల్ సిద్దయ్య,రజాక్,ముస్తఫా, రామదాసు,వందవాగిలి కాలప్ప,ఖలీల్,సిద్దమల్ల,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 254 కేసులు పరిష్కారం



**నందికొట్కూరు,డిసెంబర్ 9,ప్రభాతవార్త:** స్లానిక కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 254 కేసులు పరిష్కారం అయినట్లుగా అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నులు పి.దివాకర్ తెలిపారు. కాంపౌండబుల్ ఐపిసి 53, ఎస్‌టిసి 122, ఎడియంయన్ సిసిఎస్ 34,ఎక్స్‌సైజ్ సిసిఎస్ 10,ఓఎస్ టైటిల్ 1, పిఎల్‌సి బ్యాంక్ మ్యాటర్స్ 18, పిఎల్‌సి బిఎస్‌ఎన్‌ఎల్ మ్యాటర్స్16, మొత్తం 254 కేసులు, రూ.15,20,392లు పరిష్కారం అయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు శ్రీమతి వందన, పి.దివార తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**మిడుతూరు, డిసెంబర్09, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో ఇటీవల కబడ్డీ క్రీడాకారుడు మల్లికార్జున అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడు జూపాడుబంగ్లా మండలంలోని తుడిచెర్ల గ్రామానికి చెందిన యువకుకు కబడ్డీ శిక్షణ ఇచ్చి గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకున్నాడు. గురు మృతికి కృతజ్ఞతగా శిష్యులు మిడుతూరుకి చేరుకొని మల్లికార్జున కుటుంబానికి రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేసి తమ దయార్ధ గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులుయాదవ్, రవికుమార్‌యాదవ్, శంకర్‌యాదవ్, సంపత్‌యాదవ్, బాలరాజు, రాముడు, రాజు, మల్లి, యేసేపు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో గర్భిణి మహిళలకు ఉచిత అన్నదానం



**ఆలూరు,డిసెంబరు 9,ప్రభాతవార్త** ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రతి నెల 9వ తేదీన గర్భిణి మహిళలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ఆద్వర్యంలో కి.శే గుమ్మనూరు త్రివేణి జ్ఞాపకార్థం ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గర్భిణులతో పాటు వారి వెంట వచ్చే సహాయకులకు రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఎంపిపి కమ్మరచేడు రంగమ్మ,మండల కన్వినర్ వీరేష్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు విక్రాంత్‌రెడ్డి,ఎంపిటిసి సభ్యులు మల్లికార్జున,దేవానంద్,వైస్ ఎంపిపి భర్త శ్రీధర్,నాయకులు దీపక్,గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

## అత్తరు జాహిద్..
## నీడనిచ్చిన పార్టి తెలుగు దేశం అని మరచారా



**కోవెలకుంట్ల,డిశంబరు 9,ప్రభాతవార్త :** అదికారములో ఉన్నంత సేపు అ పార్టి నీడ ఉండి ఎంతో ఘనత పొందిన అత్తరుజాహిద్ గారు నేడు బిసిని విమర్శించే స్థాయికి చేరుకున్నారంటే అశ్చర్యం వేస్తుందని కోవెలకుంట్లకు చెందిన సాదిక్ అన్నారు. శనివారము అయన తెలుగు దేశం పార్టి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎవరైన సరే అన్నము పెట్టిన వ్యక్తిని మరువ కూడదని అ పని జాహిద్ చేశారని ఆరోపించారు. తెలుగుదేశంలో ఉండి ఎన్నో చార్లు వైసిపిని అ పార్టి నాయకులను ఎకరువు పెట్టిన జామిద్ నేడు బిసి ముస్లీంలను పట్టించేకోలేదని అనడము హాశ్యస్పదముగా ఉందని చెప్పారు. ముఖ్యంగా జాహిద్ లాంటి వారికి బిసి జనార్ధనరెడ్డి తన పక్కలెట కూర్చోబెట్టుకకుని మీటింగుల్లో ప్రదమంగా ప్రసంగించాలని ఎన్నో అవకాశాలు ఇచ్చారు. అలాంటి బిసి ముస్లీంలను పట్టించుకోవడమయు లేదని చెప్పడము చాల విడ్డూరమన్నారు.

## ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి స్థల పరిశీలన



**బేతంచెర్ల,డిసెంబర్9,ప్రభాతవార్త:** రైల్వే డబ్లింగ్ లైన్ పనులు చేపట్టడంతో రైల్వేస్టేషన్‌కు అటువైపుగా ఉన్న కాలనీవాసులు రైల్వేపట్టాల పై వెళ్లకుండా రైల్వేశాఖ గోడలను అడ్డంగా నిర్మించింది.దీంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఆయా కాలనీవాసులు రైలు పట్టాలు దాటేందుకు అవసరమైన ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికై ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి,తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డిలు శనివారం స్థలాలను పరిశీలించారు.రైల్వేస్టేషన్‌కి దగ్గరలో ఉన్నటువంటి హనుమాన్‌నగర్,సంజీవనగర్,బుడగజంగాల కాలనీ,సుబ్బారెడ్డినగర్ కాలనీవాసులు ఎటువంటి చిన్న అవసరానికైనా పట్టణంలోనికి వెళ్లాలంటే రైల్వేపట్టాలు దాటాల్సి ఉంటుంది.దీంతో రైల్వే అధికారులు రైల్వేస్టేషన్‌కు ఇరువైపులా రక్షణ గోడలను నిర్మించడంతో పట్టణంలోనికి వెళ్లేందుకు హనుమాన్‌నగర్‌లోని రైల్వే అండర్‌బ్రిడ్జి లేదా రైల్వేగేట్‌లో వెళ్లవలసి వస్తుందని మొర పెట్టుకోవడంతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలతో రెండు ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికై స్థలాలను పరిశీలించి రైల్వే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎంపిపి,నగర పంచాయతీ చైర్మన్,తహసీల్దార్లు తెలిపారు.వారితోపాటు రైల్వే అధికారులు ఉన్నారు.



## లక్ష్మిరంగనాయకస్వామికి విశేష పూజలు

**గడివేముల, డిసెంబర్09, ప్రభాతవార్త;** మండలంలోని గని, ఒండుట్ల గ్రామ సమీపంలో గల స్వయంభూ శ్రీలక్ష్మి రంగనాయకస్వామి అభిషేకప్రియునిగా మరియు అలంకార ప్రియునిగా దర్శనమిచ్చాడు. భక్తులు పెద్ద ఎతు ్తన రంగస్వామి ఆలయం వద్దకు చేరుకుని కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ నల్లల ప్రభాకర్‌రెడ్డి తగు ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా పరిశుద్ధ జన్మోత్సవ ప్రతిష్ఠ దినం



**చాగలమర్రి, డిసెంబర్9, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో 131 సంవత్సరాల చరిత్ర గల చర్చి ప్రతిష్ఠ దినోత్సవాన్ని శనివారం డినరీ చైర్మన్ రెవరేండ్ వరప్రసాద్ అధ్యక్షతన ముత్యాలపాడు పరిశుద్ధ జన్మోత్సవ చర్చి ఫాదర్ రెవరేండ్ సంజీవరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా చర్చి ప్రతిష్ఠ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చర్చిలో ఉదయం ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు.1893వ సంవత్సరం డిసెంబర్ 3వ తేదిన అప్పటి మిషనరీ అయిన ఫెడ్రిక్‌జల్ చేత ప్రతిష్ఠించబడి రెవరేండ్ దిండి షపర్డ్ నిర్మించబడి నేటికి 131వ సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ప్రత్యేక విశేషం.ఆనాటి నుండి నేటి వరకు నంద్యాల అధ్యక్ష సంఘం(ఎస్పీజీ)ఆధ్వర్యంలో ప్రస్తుతం సీఎస్ఐ జన్మోత్సవ ఆలయంగా ఎన్నో సేవలను ఎంతో మంది మతగురువులను ఎందరినో ప్రవీణులుగా ఈ సంఘం సభ్యులు తీర్చిదిద్దడం విశేషం.ప్రతిష్ఠ దినోత్సవం క్రీస్తు జన్మదినం ప్రసంగాన్ని రేవరేండ్ వరప్రసాద్,నంద్యాల అధ్యక్షఖండపు వైస్ ప్రెసిడెంట్ బోధించారు.అనంతరం చర్చి ప్రదక్షిణలు చేసి ప్రత్యేక ఆరాధనలు,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ డీనరి చైర్మన్ రెవరేండ్ సునీల్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ ప్రార్థనలో గురువులు రెవరేండ్ గ్లడ్‌సన్,రెవరేండ్ గాబ్రియేల్,రెవరేండ్ చల్లా స్టీఫెన్,రెవరేండ్ సువార్త బాబు,రెవరేండ్ రంజిత్,సంఘం పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.అనంతరం చర్చి ఆవరణంలో చర్చి కమిటీ ఆధ్వర్యంలో ప్రేమఇందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ ప్రార్థనల్లో అధిక సంఖ్యలో క్రిస్టియన్ సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## బాల కార్మికులు లేని సమాజాన్ని సాదిద్ధాం



**నంద్యాల విద్య, డిసెంబరు 09, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో నూటికి నూరుశాతం బాలకార్మికులు లేని జిల్లాగా రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలోని అధికారులందరూ శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ బషీరున్నీసా బేగం, ఎంఈఓ బ్రహ్మం, ప్రత్యామ్నాయ పాఠశాలల అధికారి రఘురామిరెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న బాలకార్మికులను గుర్తించినట్లు యజమానులపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. మోటారుబైక్ రిపేరి షాపు వద్ద, మహబూబుబాషా ఐరన్‌షాప్, ఆటోషాప్, సీట్ కవర్ షాపుల వద్ద బాలకార్మికులు ఉన్నట్లు గుర్తించామని యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానాలు విధిస్తామన్నారు. 14సంవత్సరాలలోపు బాలకార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారిపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ పిల్లలందరిని సమీప పాఠశాల, ఓపెన్ పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న నంద్యాల అసెంబ్లీ
## బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభం



**నంద్యాల, డిసెంబరు 09, ప్రభాతవార్త:** జిల్లాలోని నంద్యాల నియోజకవర్గ అసెంబ్లీ స్థాయి భారతీయ జనతాపార్టీ కార్యాలయాన్ని ఈనెల 14వ తేదిన ప్రారంభిస్తున్నట్లు అసెంబ్లీ బీజేపీ నియోజకవర్గ కన్వీనరు అభిరుచి మధు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తర్వాత నంద్యాల నియోజకవర్గానికి బీజేపీ అసెంబ్లీ కన్వీనరుగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురేంధశ్వరి నియమించడం జరిగింది. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు నంద్యాల జిల్లా అధ్యక్షురాలు డా.బైరెడ్డి శబరి ఆదేశానుసానురం నూతన అసెంబ్లీ కార్యాలయాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి ఎదురుగా నూతనంగా కార్యాలయంను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు, సీనియరు నాయకులు పాల్గొంటారని మండల నాయకులు, పార్టీ కార్తకర్తలు, అభిమానులు ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జగనన్న రాజ్యాన్ని మరలా ప్రజలు కోరుకుంటున్నారు ; వెల్లాల మధుసూదనశర్మ



**ఆదోనిటౌన్, డిసెంబర్09, ప్రభాతవార్త;** జగనన్న రాజ్యాన్ని మరలా ప్రజలు కోరుకుంటున్నారని, ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయమని, వాడవాడలా అభివృద్ధి జగనన్నతోనే సాధ్య పడిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, వార్డు ఇన్‌చార్జి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని 21వ వార్డు ఇన్‌చార్జి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద, బడుగు, బలహీనవర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అమ్మ ఒడి, వసతి దీవెన, పొదుపు మహిళలకు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా, జగనన్న ఆసరా, జగనన్న గోరుముద్ద, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంలో సీఎం సఫలీకృతుడయ్యాడని చెప్పారు. మరొకసారి జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం ఇచ్చి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నాగభూషణంరెడ్డి, కన్వీనర్లు చిన్నగౌడ్, రంగస్వామి, లక్ష్మన్న, రఫిక , లలిత, రేఖమ్మ, సురేష్, మంజునాథ్, నవీన్‌కుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నంద్యాలలో మహాయోగిని
## శాంభవి ప్రత్యేక పూజలతో హల్‌చల్



**నంద్యాల టెక్కె, డిసెంబరు 09, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో మహాయోగినిగా భావించే శాంభవి మరోసారి హల్‌చల్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన సంఘటన నంద్యాలలో శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు మహాయోగిని శాంభవి నంద్యాలలో బస్టాండు సమీపాన గల నీలకంఠేశ్వర మధువర్తి బాల లింగమయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గతంలో శాంభవి దలైలామ శిష్యురాలునంటూ నంద్యాల చుట్టుపక్కల్లో ఉన్న నవనందుల్లో ఒక్కటైన సూర్యనందిలో మకాం వేశారు. ఆ ప్రాంతంలో గత కొద్దినెలలుగా ఉంటూ దలైలామ శిష్యురాలనంటూ ఆయన సూచనలు అనుసరిస్తూ సనాతన ధర్మాన్ని పాటిస్తున్నానని ఆనాడు తెలిపారు. గతంలో జరిగిన సంఘటనలు తెలిసిన కొందరు నంద్యాలకు శాంభవి రావడంతో కొంత కలకలం ఏర్పడింది.

## గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం - సర్పంచ్ పాల్ దినకర్



**కౌతాళంరూరల్, డిసెంబర్09, ప్రభాతవార్త;** ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని సర్పంచ్ పాల్‌దినకర్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రమైన కౌతాళంలోని సచివాలయం-01 పరిధిలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మండల కన్వీనర్ ప్రహ్లాద ఆచారి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అందుతున్న పథకాలను ప్రతి ఇంటికి పోయి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమదృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య, అవతారం, సమ్మద్, ఉమాపతి, బుజ్జిస్వామి, వడ్డే రాము, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్వర సమస్యల పరిష్కారం కోసమే లోక్‌అదాలత్

**- 2వ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ**



ఆదోనిలీగల్, డిసెంబర్09, ప్రభాతవార్త; వివిధ రకాల కేసులకు సంబంధించి సమస్యల పరిష్కారం కోసమే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదోని 2వ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సివిల్, క్రిమినల్ కేసుతో పాటు చెక్‌బౌన్స్, మోటార్‌వాహనాలకు సంబంధించి, బ్యాంకు రుణాలతో పాటు వివిధ రకాల కేసులను ఇరువర్గాల ఒప్పందం మేరకే పరిష్కారం చేశరు. అలాగే చిన్నపాటి పెట్టి కేసులు కూడా పరిష్కారం చేశారు. అనంతరం జిల్లా జడ్జి పి.జె.సుధ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని గుర్తు చేశారు. పగ ప్రతీకారం, కక్ష్యలతో కేసులు పరిష్కారం కోసం కోర్టుల చుట్టూ తిరగకుండా జాతీయ లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆనంద్, సీనియర్ న్యాయవాదులు గిరిధర్, శివకుమార్‌స్వామి, మలిల్కఆర్జున, ఉమాకుమార్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



**గోనెగండ్ల డిశంబరు 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో దుర్గా భవాని,గోమాత ఆరాధ నోత్సవాల సందర్భంగా జరిగిన తాలుకా స్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి,ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన కోడుమూరు జట్టుకు రూ.12016లు, ద్వితీయ స్థానంలో నిలిచిన హెచ్ కైరవాడి జట్టుకు రూ.6016లను దేవాలయ నిర్వాహకులు అందజేశారు.ఈ పోటీలలో పలు ప్రాంతాల నుంచి దాదాపు 15 జట్లు పాల్గొన్నాయి, గ్రామ పెద్దలు క్రిడాకారులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు -రూ.1.50 లక్షలు స్వాధీనం



**బండిఆత్మకూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని జిసి పాలెం గ్రామ శివారులోని మొండికట్ట చెరువు వద్ద పేకాట అడుతున్న 11 మంది పేకాటరాయుళ్ళను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లిఖార్జున తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు జిసిపాలెం గ్రామ శివారులో కొందరు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి పేకాట అడుతున్నారన్న సమాచారంతో ఘనటస్థలానికి సిబ ్బందితో వెళ్లి దాడులు చేసినట్లు చేసినట్లు తెలిపారు. ఈదాడుల్లో 11 మంది పేకాటదారులను అదపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.1.50 లక్షల నగదు, 7 సెల్‌ఫోన్లు, 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట అడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ అక్బర్, శివలింగం పాల్గొన్నారు.

## భూహక్కుల చట్టంను రద్దు చేయాలి



**ఆదోనిలీగల్, డిసెంబర్09, ప్రభాతవార్త;** ప్రజల ఆస్తులకు భద్రతలేని భూ హక్కుల చట్టం-2023ను రద్దు చేయాలని ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనితాభాయి, సునీతారెడ్డి, సవితారాణిలు డిమాండ్ చేశారు. ఆదోని న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కోర్టు ముందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు భద్రతలేని 2023 భూ హక్కుల చట్టం ద్వారా సామాన్యులకు తీవ్ర అన్యాం జరుగుతుందన్నరు. అధికార పార్టీ ఆదేశాల ప్రకారం నిర్ణయాలు తీసుకునే రెవెన్యూ, ఇతర యంత్రాంగం ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ణయించినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రహ్లాద, శ్రీధర్‌సింగ్, ఎల్.కె.జీవన్‌సింగ్, ఈరన్న, రామలింగ, సుబ్బయ్య, చిన్న ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి చూపు కూడా ముస్లీంల వైపు మళ్లనుందా?

**నంద్యాల, డిశంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** నవనందుల కోట అంటే ఇటీవల రెడ్ల సామాజికము వశము అయింది. అయితే ఇటీవల అందులో రెండు ప్రదాన పార్టిలు దానిని మార్చనున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అందులో తెలుగు దేశం పార్టి ఒక అడుగుముందుకు వేసి ఇంతకు మునుపే తన అభ్యర్థి ముస్లీం సామాజిక వ్యక్తి అయిన సీనియర్ నాయకుడు వరుస విజయాలు సాదించి మంత్రిగా చైర్మన్ స్వీకరుగా పని చేసిన వ్యక్తి ఇంచార్జి బాద్యతలు అప్పగించింది. దీనితో అదే బాటలో అదికార పార్టి కూడా పయనిస్తుందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. సాదారణ ఎన్నికలకు ఇంకా మేడు నెలలు మాత్రమే గడవు ఉండటముతో నంద్యాలలో రాజకీయాలు చాలా వేడిఎక్కాయి. ముఖ్యంగా పక్క రాష్ట్రమైన తెలంగాణలో అదికారము మార్పు జరుగడముతో ఎపిలో కూడా మార్పువస్తుందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్న తరుణంలో ప్రదాన రెండు పార్టిలు వైసిపి తెలుగు దేశం టికెట్ల విషయంలో చాలా జాగ్రత్త పడతున్నాయ. నంద్యాల అంటే రాజకీయాల సంచానాలకు మారు పేరు ఇక్కడి నుండి దేశ అత్యున్నత పదవిని పొందిన వారున్నారు. అలాగే ప్రదాన మంత్రి పదవిని కూడా నంద్యాల అందించిన ఘనత ఉంది. ఇలాంటి తరుణంలో మొన్నటి వరకు తెలుగు దేశం పార్టి ఇంచార్జిగా ఉన్న భూమాబ్రహ్మానందరెడ్డిని తెలుగు దేశం పార్టి పక్కన పెట్టి సీనియర్ నాయకుడు యంయండి ఫరూక్‌కు బాద్యతలు అప్పగించింది, నంద్యాల అంటే ముస్లీంలు అదికము ఉన్నా నియోజకవర్గంలో ఈ స్థానము ఎలాగైన సాదించలనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు భూమాను పక్కన పెట్టి ముస్లీం సామాజిక వర్గానికి చెందిన ఫరూక్‌కు ఇంచార్జి బాద్యతలు అప్పగించారు. దీనితో వైసిపి అదిస్థానము కూడా ఈ స్థానము అలోచనలో పడినట్లు సమాచారము. దీనితో వైసిపి కూడా ముస్లీం మైనార్టి నాయకుడికి అసెంబ్లీ టికెట్లు కేటాయించి సిటి ంగుకు యంపి టికెట్లు ఇచ్చే అలోచన చేస్తున్నట్లు అత్యంత విశ్వసీయ సమాచారము. అందులో బాగంగా ముస్లీం నాయకుడు సౌమ్యుడుగా పేరొందిన డియస్ హబీబుల్లా గురించి ఇంటల ఁజెన్సీ ద్వారా రిపోర్టును తెప్పించుకుంటున్నట్లు సమాచారము. నంద్యాలలో రాజకీయంగనే కాకుండా వ్యాపారాకలు నిలయమైంది. నంద్యాల లో ముస్లీం ఓటు



బ్యాంకు అత్యంత ప్రదానము అందులో కూడా వారి శాతమే ఇక్కడ అదికము. అందుకే రెండు ప్రదాన పార్టిలు వారినే ఎన్నుకుంటున్నాయి తెలుస్తోంది. నిన్న మొన్నటి వరకు రెడ్ల రాజ్యాంగా మారిన నంద్యాల ఈ సారి మాత్రము ముస్లీంల రాజ్యము కానుందా అంటే అవుననే సమాదనాము ప్రజల్లో వినిపిస్తోంది. వరుస విజయాలు సాదించిన ముస్లీం నాయకుడి యంయండి ఫరూక్ ఓటమి చవి చూడముతో అతనిని పక్కన పెట్టారు. అటు తర్వాత నవనందుల కోట కాస్త రెడ్ల కోగా మారింది. 2014లో వైసిపి నుండి పోటీచేసి విజయం సాదించారు వైసిపిలో మైనార్టి నాయకులు లేక పోవడముతో అదిస్టానము హబీబుల్లాను గుర్తించింది. 2014లో అనుహ్యంగా రాజకీయాల్లో వచ్చిన ఒక క్రేజీ సాందించారు డియస్ హబీబుల్లా పోటీ చేసి రెండు పెద్ద పార్టిలకు వనుకు పుట్టించారు. దీనితో ఎన్నికల అనంతరము డియస్ హబీబుల్లాను జగన్ గుర్తించి వైసిపిలో చేర్చుకున్నారు. అటు తర్వాత ముస్లీంలకు నేనున్నాంటు భరోసా కల్పిస్తు వచ్చారు. అటు తరా ్వత రాజకీయాలు చాలా మలుపుతిరిగాయి. దీనితో వైసిప తరుపున గెలిచిన భూమా నాగిరెడ్డి ఉన్నంటుండి తెలుగు దేశం తీర్థము పుచ్చుకున్నారు. దీనితో రాజకీయాలు పూర్తిగా మారి పోయాయి అనంతరము జరిగిన పరిమాణాల నేపద్యంలో భూమా నాగిరెడ్డి గుండె పోటుతో మరణము పొందారు. అటు తర్వాత రాకీయాలు తిరిగి మలుపు తిరిగాయి. ఉప ఎన్నికల్లో బాగంగా నాగిరెడ్డి వారసుడుగా రంగములోకి వచ్చారు భూమా బ్రహ్మానందరెడ్డి దీనితో అప్పటి వరకు తెలుగు దేశంలో ఉన్న శిల్పా వైసిపి లోకి చేరుకున్నారు. దీనితో వైసిపి శిల్పా మోహన్‌రెడ్డి అభ్యర్థిగా ప్రకటించి ప్రచారము చేసింది. అప్పుడు ఓటమి చెందారు. తర్వాత జరిగిన సాదారణ ఎన్నికల్లో తిరిగి వైసిపి చెందిన రవిచంద్రకిశోరురెడ్డి విజయం సాదించారు. ఇలాంటి తరుణంలో నంద్యాల స్థానమును ఎలాగైన కైవశము చేసుకోవాలనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు ఫరూక్‌ను ఇంచార్జ్గా నియమించారు. దీనితో వైసిపి అదిష్టానము కూడా కాస్త అలోచనలో పడినట్లు సమాచారము. దీనితో 2014 ఎన్నికల తరువాత పార్టిలో చేర్చుకున్న డియస హబిబుల్లా పేరు ప్రస్థావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈయన టిడిపి ప్రభుత్వంపై పోరాటాలు చేశారు. గుంటూరులో జరిగిన నారా హమారా అనే కార్యక్రమంలోతెలుగు దేశంపార్టి మైనార్టిలకు ఎటువంటి మేలు చేయలేదంటు బహిరంగముగా అసంతృప్తిని వ్యక్తం చేస్తు ప్లేకార్డులు పట్టుకుని ప్రదర్శించారు. దీనితో అప్పటి టిడిపి ప్రభుత్వం9మందిపై రాజద్రోహ కేసులు నమోదు చేసింది. దీనితో డియస్ హబీబుల్లా రాష్ట్ర వ్యాప్తంగా సంచనము సృష్టించారు. మైనార్టి నాయకుల దృష్టిలో పడ్డారు. 2019 లో వైసిపి అదికారములోకి వచ్చిన పిదప 9మందిపై కేసులు ఎత్తి వేసింది. వైసిపి పార్టిలో చేరే సయమంలో హబీబుల్లాకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సమాచారము. అయితే రాజకీయాల కారణంగా దానికి ఇస్సాకు బాషకు కట్టబెట్టారు. దీనితో హబీబుల్లా నిరాశ చెందకుండా వైసిపి పార్టి ప్రభుత్వం మైనార్టి సలహాదారుగా నియమించింది. ఈపర పరలో తెలుగు దేశం పార్టి 2024ఎన్నికల సమరానికి సమాయత్తమై ఫరూక్ ఇంచార్జ్జ బాద్యతలు అప్పగించడముతో వైసిపి కూడా అలోచనలో పడినట్లు సమాచారము. దీనికి తోడు నంద్యాలలో ఐప్యాక్ టీం చాలా లోతుగా సర్వే చేసినట్లు సమాచారము. అందులో బాగంగా ముస్లీం జనాబా అదికము ఉన ్న చోట ప్రత్యర్థి పార్టి తొందర పడి ముస్లీంలకు కేటాయించగా వైసిపి కూడా అదేబాటలో పయనించాలనే రీతిలో అలోచనలు చేస్తున్నట్లు సమాచారము అందులో బాగంగానే డియస హబీబుల్లా తెరమీదకు వస్తున్నట్టు తెలుస్తోంది. చూద్దాం మరి ఏమి జరుగుతోందో?

## ఘనంగా నోపా భవన ప్రారంభోత్సవం,

## నాయిబ్రాహ్మణ కార్తీక వనభోజన కార్యక్రమం

**కర్నూలుమున్సి పాలిటీ, డిసెంబర్9, ప్రభాతవార్త:** నాయిబ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషియనల్స్ కర్నూలు వారి ఆద్వర్యంలో నిర్మించిన నూతన భవన ప్రారంభోత్సవం మరియు నాయిబ్రాహ్మణ వనభోజన కార్యక్రమం స్థానిక రాయలసీమ యూనివర్సిటీ దగ్గరలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నోపా అధ్యక్షులు డాక్టర్ నవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా నగర మేయర్ బి.వై.రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఎంపి బుట్టా రేణుక, డీఎస్పీ మహబూబ్ బాషా, సీఐ ఉపేంద్ర, నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జంబుల జనార్ధన్‌లు హాజరయ్యారు. నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నాయిబ్రాహ్మణ సోదరులు వనభోజన కార్యక్రమం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ముఖ్యంగా నాయిబ్రా హ్మణ సోదరులు నిర్మించిన విద్యార్థి వసతి గృహం ఎంతో బాగుందని వీరు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని మారుమూల గ్రామాల నుండి వచ్చే పేద విద్యార్థులకు ఈ వసతి గృహం ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. అనంతరం కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి నిరుపేద విద్యార్థులకు జిల్లా కేంద్రంలో ఒక షెల్టర్ ఉండాలనే ఉద్దేశ్యంతో కీ.శే.లు సి.వి.నరసయ్యగారు ధృఢసంకల్పంతో భవన నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు. ఆయన మరణానంతరం ఆ బాధ్యతను ఆయన తనయుడు డాక్టర్ నవీణ్ కుమార్ తన భుజస్కందాల పై వేసుకుని ఎంతో శ్రమించి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. పేద నాయిబ్రాహ్మణ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినిగించుకుని ఉన్నత చదువులు చదవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం టీటీడీ ట్రస్ట్ బోర్డు మెంబర్ సిద్దవటం యానాదయ్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం నాయిబ్రాహ్మణులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని నాయిబ్రాహ్మణులకు వారి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించిందని కొనియాడారు. అలాగే జగనన్న తోడు కింద పేద నాయిబ్రాహ్మణులకు రూ.10వేలు ఉచితంగా అందిస్తుందన్నారు. జగనన ్న ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి నాడు-నేడు కింద రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని స్కూళ్లను ఆధునీకరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా మన కర్నూలు పట్టణంలో నాయిబ్రాహ్మణులు ఒక అద్భుతమైన



భవనాన్ని నిర్మించుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. తకార్యక్రమంలో జిల్లా నలుమూలల ఉండి వచ్చిన నాయిబ్రాహ్మణ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికి కూడా అలాగే భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలంటూ డాక్టర్ నవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నోపా ఉపాధ్యక్షులు ధన విజేయుడు, నోపా జనరల్ సెక్రటరీ పోలీస్ వెంకటస్వామి, నోపా కోశాధికారి అనుగొండ మద్దిలేటి, రామాంజనేయులు, మల్లికార్జున, వెంకటేష్, పసుపల మధు, లక్ష్మీపురం రాఘవేంద్ర, దేవనకొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి మూల్యంకన నిధులను వాటాలు

**- విద్యాశాఖలో దొంగలమూఠా.....**
**.డిఇఒను సస్పెండ్ చేయాలి**

**కర్నూలు విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్త:** 2022-23 విద్యాసంవత్సరానికి సంబంధించి పదవతరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకణం ముగిసి 9 నెలలు గడిచినా ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన దాదాపు రూ.63 లక్షల మూల్యాంకణ సొమ్మును నేటికి చెల్లించలేదు. పదేపదే అధికారులను అడిగితే ఇప్పటికి కేవలం 20 శాతం సొమ్ము అనగా ఉపాధ్యాయునికి సరాసరి రూ.6 వేలు రావాల్సి ఉండగా కేవలం ఒక్కొక్కరికి రూ.1500 నుండి రూ.2 వేలు ఉపాధ్యాయుల ఖాతాలకు జమచేశారు. అందరికి ఇచ్చినట్లుగా ఉపాధ్యాయులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. మిగిలిన సొమ్ము ఏవరి ఖాతాల్లో జమచేశారో అధికారులు చెప్పాలి. దాదాపు రూ.48 లక్షలు జిల్లా విద్యాశాఖాధికారి, అసిస్టెంటు కమిషనరు మరికొంత మంది సిబ్బందికి కూడ గట్టుకొని వాటాలు వేసుకొని దిగమింగినారు. తేలుకుట్టిన దొంగల్లా సరైన సమాధానం చెప్పలేక దాటవేస్తున్నారు. ఎన్నిసారు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు విన్నవించినప్పటికి నిర్లక్ష్యం గా వ్యహారిస్తున్నారు. అధికారుల్లో నిజాయితీగా ఉం టే తాము అవినీతికి పాల్పడకపోతే ఉపాధ్యాయు లకు చెల్లించాలన్నారు. అధికారుల తీరుమారకుంటే తగిన రితీలో సమాధానం చెబుతామని బహుజన టీచర్స్ అసోసియేన్ జిల్లా గౌరవాధ్యక్షులు డి రామశేషయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుధాకర్, జిల్లా కార్యదర్శి ఎస్ నందీశ్వరుడు అధికారులను వెల్లడించారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యక్రమంలో జరిగిన సమావేశంలో డి రామ శేషయ్య, సుధాకర్, నందీశ్వరుడు పాల్గొన్నారు.

## బనగానపల్లె బలిజ సంఘీయులు మా కుటుంబ సభ్యులతో సమానం

**- బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం**
**- హాజరైన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, డిసెంబర్9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం బలిజ సంఘం మండల అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, బలిజ సంఘం గౌరవాధ్యక్షులు సూరా రామసుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు నీలి పుల్లన్న, సెక్రటరీ సుబ్బారావు, జాయింట్ వైస్‌ప్రెసిడెంట్‌లు నామాల మహేష్, ఆకుల భాస్కర్, జాయింట్ సెక్రటరీ క్యాంటిన్ ప్రసాద్, ట్రెజరర్ సూరా కిషోర్, రామకృష్ణ, మనోజ్‌ల ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మా కుటుంబానికి బలిజ సంఘీయులతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. అనాదిగా బలిజ సంఘీయులు తమ కుటుంబ సభ్యులను అన్న, మామ అని పిలిచేంత సాన్నిహిత్యం ఉందని ఆయన గుర్తు చేశారు. బనగానపల్లె నియోజకవర్గంలో కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజా సేవ చేస్తున్నానని ఎవరికి ఏ అవసరం వచ్చినా తన శక్తిమేర పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. ఈ రోజు బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయుల విగ్రహ ఏర్పాటుకు తన వంతుగా స్థల కేటాయింపు చేయడం జరిగిందని చెప్పారు. బలిజ సంఘీయులందరూ ఐకమత్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆనాడు చిరంజీవి ఆశీస్సులతో ప్రజారాజ్యం పార్టీ తరుపున మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో రెండవసారి శాసనసభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. దైవసంకల్పంతో, ప్రజా ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేస్తున్నానని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల బలిజ సంఘం అధ్యక్షులు కునుకుంట్ల రామన్న, నీరుకట్టు కిట్టన్న, కంపిలి నారాయణ, తూర్పుపాటి వరప్రసాద్, గుర్రాల శివరామ్, కోవెలకుంట్ల బలిజ సంఘీయులు ఈశ్వరయ్య, బనగానపల్లె మండల బలిజ సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మినారాయణరెడ్డి మృతి తీరని లోటు

**చాగలమర్రి, డిసెంబర్9, ప్రభాతవార్త:** మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎర్రమల లక్ష్మినారాయణరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని ఆళ్లగడ్డ టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. లక్ష్మినారా యణరెడ్డి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న విఖ్యాత్‌రెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబీకులకు తమ సానుభూతిని తెలిపారు. లక్ష్మినారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ ఎంతో



చురుగ్గా పార్టీ కోసం పనిచేశారన్నారు. అలాంటి మనిషి మనమధ్య లేకపోవడం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. లక్ష్మినారాయణరెడ్డి కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. పలువురు టీడీపీ నాయకులు లక్ష్మినారాయణరెడ్డి మృతికి సంతాపం తెలిపారు.

## వైసిపికి షాక్ సైకిల్ ఎక్కిన నడిగడ్డ యువకులు



**నంద్యాల, డిశంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** ఒకప్పుడు నంద్యాల అంటే వరుస విజయాలతో దూసుకుని పోయే తెలుగు దేశం అటు తర్వాత వరుస అపజయాలు చవి చూస్తు వచ్చింది. ఇటీవల ఒక ఉప ఎన్నికలల్లో సర్వశక్తులు వడ్డి విజయం సాదించింది అటు తర్వాత 2019 తిరిగి చితికల పడింది. దీనితో ఎలాగైన ఈ సార్వత్రిక ఎన్నికలో తిరిగి నంద్యాలల్లో సైకిల్ జోరు పెంచాలనే లక్ష్యంతో పార్టి ఇంచార్జి బాద్యతలను సీనియర్ నాయకుడు లోకల్ వ్యక్తి యంయండి ఫరూక్‌కు అప్పగించడముతో అయన కాళ్లకు బలపము కట్టుకుని సైకిల్ జోరుపెంచడానికి తీవ్రంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో బాగంగనే శనివారము నంద్యాల నడిగడ్డకు చెందిన యువకులను పార్టిలోకి అహ్వానించారు. ఇటీవల నంద్యాల నడిగడ్డ వైసిపికి కోట గోడగా నిలుస్తున్న తరుణంలో అక్కడున్న యువకులను తెలుగు దేశం పార్టి అకర్షించింది. ఈ అకర్షణలో బాగంగా ఫిరోజ్ చక్రము తిప్పగా నడిగడ్డ యువకులు సైకిల్ ఎక్కారు. ఈసందర్భముగా యంయండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ఇంత అబివృద్ది చెందిందటంటే ఒక్క తెలుగు దేశం హాయాంలోనే జరిగిందన్నారు. వైసిపి పాలనలో నంద్యాల అబివృద్ది పూర్తిగా గాడి తప్పిందన్నారు. ఇక్కడ ముస్లీంలు అదికముగా ఉన్నారు వారిని వైసిపి ప్రభుత్వం విస్మరించిందన్నారు. అలాగే అదికారమును అడ్డంపెట్టుకుని అరాచకాలు చేస్తున్నారని వాటిని భరించలేకనే ముస్లీం యువకులు తెలుగు దేశం తీర్థము పుచ్చుకున్నారని చెప్పారు. నంద్యాల అంటే తెలుగు దేశం పార్టికి కోట గోడ అలాంటి గోడను తిరిగి పుర:నిర్మాణము చేసి చంద్రబాబు నాయుడికి నవనందుల కోటను మళ్లీ అప్పగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## మాకు ఇష్టం లేకున్నా కండువాలు వేశారు...

**- మేము ఎప్పటికీ వైఎస్సార్సీపీలోనే ఉంటాం**
**- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎన్నో లాభాలు పొందాం**
**- నాగశేషులు, నారాయణ, రాముడు**



**గడివేముల, డిసెంబర్09, ప్రభాతవార్త;** మేము వ్యక్తిగత కారణాలతో శుక్రవారం కర్నూలుకు వెళ్లింటే టీడీపీలో చేరినట్లు ప్రచారం చేయడం మంచిది కాదని గడిగరేవుల నాగశేషులు, నారాయణ, రాముడులు తెలిపారు. శనివారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఇంటి వద్ద కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి వైఎస్సార్సీపీలో ఉన్నాం, ప్రభుత్వంలో మా కుటుంబాలు ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగతంగా బాగుపడ్డాము. దీంతో వైఎస్సార్సీపీని వదిలిపెట్టే పరిస్థితి లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని వదిలి మునిగిపోయిన టీడీపీ పార్టీలో చేరేది లేదని స్పష్టం చేశారు. గడిగరేవుల సర్పంచ్ రామ్మెహన్‌రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో ఎవరూ పార్టీ వీడలేదని అనవసరంగా ప్ప మీడియా ప్రచారం చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే పేదల పక్షాన నిలబడి అందరికీ న్యాయం చేస్తున్నారని కొనియాడారు. కర్నూలుకు వ్యక్తిగత కారనాలతో వెళ్లిన వారిని బలవంతంగా కండువాలు వేసి టీడీపీ పార్టీలో చేరినట్లు ప్రచారం చేయడం దారుణమన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారన్నారు. అనంతరం పాణ్యం ఎమ్మెల్యేను కలిసి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు జక్కుల వెంకటరమణ, చింతల గోవిందరాజులు, నగిరి శివుడు, గోపాలయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఉసేన్‌బాషా, ఉప సర్పంచ్ గోదా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుండం ఆంజనేయస్వామిలో ప్రత్యేక పూజలు



**కొలిమిగుండ్ల, డిసెంబర్9, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని కోమారుమానుపల్లె గ్రామ సమీపంలో వెలసిన ప్రసిద్ద పుణ్యక్షేత్రం గుండం ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాస చివరి శనివారంను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి ప్రీతికరమైన ఆకుపూజ, పంచామృతాభిషేకం, విశేష పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గుండం ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ సాంప్రదాయాలతో కాటసానికి గ్రామపెద్దలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, కామిని తిమ్మారెడ్డి, ఇటిక్యాల శేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు పులి పెద్దిరెడ్డి, రామనాథరెడ్డి పాల్గొన్నారు.
)

## టిడిపితోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ- మాండ్ర



**జూపాడుబంగ్లా, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీతోనే రాష్ట్ర అభివ ృద్ధి..భవిష్యత్తు బాగుండాలి అంటే బాబు రావాలి అని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా మండలం 80 బన్నూరు గ్రామంలో శనివారం సాయంత్రం బాబు ష్యూర్టీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాం డ్ర శివానందరెడ్డి స్థానిక టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివ ృద్ధి, సంక్షేమం సాధ్యమనా ్నరు. తెలుగు దేశం అధికారం చేపట్టిన తరువాత మ్యానిఫెస్టో ప్రకారం యువతకు ఉపాది, మహిళలకు మహాశక్తి పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000లు , పిల్లలకు భవిష్యత్తు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కిస్తామన్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయడాన్ని ప్రజలంతా నిరసిస్తున్నారన్నారు. అధికార పార్టీ కక్షసాధింపు చర్యలకు భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ సూర్య, క్లస్టర్‌స్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వరరెడ్డి, నంద్యాల పార్లమెంట్ బిసిసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్ కుమార్‌యాదవ్, మండల ఐటిడిపి అధ్యక్షుడు నూర్ అహ్మద్, మండల తెలుగు రైతు అధ్యక్షుడు పిక్కిలి శ్రీనివాసులు, శివరామిరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు పరమేశ్వరరెడ్డి, అశోక్ రెడ్డి, శేఖర్‌గౌడు, వెంకటేశ్వరెడ్డి, ఉస్మాన్‌భాష, రవికాంత్, మన్సూర్, బాబు, శాలు, రవియాదవ్, సుబ్బన ్న, మద్దూరు సుదాకర్, వేణుగోపాల్‌రెడ్డి, మందడి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలేటిస్వామి ఆలయానికి రూ.8.70లక్షల ఆదాయం



**బేతంచెర్ల, డిసెంబర్9, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.8,70,061ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామిఅమ్మవార్లకు వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం టిక్కెట్లు, తలనీలాలు, టిక్కెట్ల విక్రయాలు, లడ్డూ ప్రసాద విక్రయాలు, విరాళాలు, లీజుల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు. ఇందులో గుంతకల్ పట్టణం ఎస్‌బీఐ కాలనీకి చెందిన కె.ఓబులయ్య ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయలు చెక్కు ద్వారా విరాళం అందజేసినట్లు వారు తెలిపారు. స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులు ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 21వ తేది నుండి 23వ తేది వరకు జంతుబలులను అనుమతించారన్న విషయాన్ని గమనించగలరని వారి వారి కార్యక్రమాలను వాయిదా వేసుకోవాల్సిందిగా కోరారు.

## ట్రాక్టర్ బోల్తా - వ్యక్తి మృతి



**చాగలమర్రి, డిసెంబర్9, ప్రభాతవార్త:** మండలంలోని చింతలచెరువు గ్రామంలో పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్ వెలుతున్న ఎర్రమల లక్ష్మినారాయణరెడ్డి(47)ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తా పడడంతో అక్కడిక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన లక్ష్మినారాయణరెడ్డి శనివారం తెల్లవారుజామును ట్రాక్టర్ తీసుకుని పొలం దునే ్నందుకు వెళ్లారని పొలానికి వెళ్లే రస్తాలో ధాన్యం ఆరబోయడంతో పక్క నుంచి వెళ్లేందుకు ప్రయత్నించడంతో ట్రాక్టర్ ప్రమాదవశాత్తూ తెలుగుగంగ కాలువలో బోల్తాపడింది. దీంతో ట్రాక్టర్‌లోని లక్ష్మినారాయణరెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమణయ్య వివరించారు.

## ఘనంగా హనుమాన్ వ్రతం

**హోమం, ఊరేగింపు కార్యక్రమాలు...**



**వెల్దుర్తి, డిసెంబర్9, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద గల ఆలయంలో శనివారం హనుమాన్‌వ్రతం, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటివెంకటరామిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డితో పాటు వైకాపా నాయకులు హాజరై హోమం కార్యక్రమంలో పాల్గొని, ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆంజనేయస్వామి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని ఎమ్మెల్యే శ్రీదేవి కోరుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు రామాంజనేయులు, హనుమన్‌వ్రత కమిటీ సభ్యులు డాక్టర్. రఘునాథ్‌రెడ్డి ఎమ్మెల్యేకు స్వాగతం పలికి పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వారిని శాలువతో సత్కరించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. సాయంకాలం ఉత్సవ ఆంజనేయ విగ్రహంతో వెల్దుర్తి పట్టణంలో ఊరేగింపు చేశారు. ఊరేగింపులో చిన్నారుల నృత్యాలు, గురవయ్యల డప్పులు, మాలాధారణ భక్తులతో పట్టణ పురవీధుల్లో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు, అయ్యప్ప ఆలయ కమిటీ కార్యదర్శి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**ఆదోనిటౌన్, డిసెంబర్09, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద శనివారం మోటార్ సైకిల్‌పై అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న పట్టణానికి చెందిన బోయ ఉదయ్‌కుమార్, బోయ నరసింహులను అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. వారి వద్ద నుంచి 9 కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యం బాక్సులను, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధుసూదనరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా వైఎస్ భారతమ్మ జన్మదిన వేడుకలు

**- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**గూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గూడూరులో శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ జన్మదిన వేడుకలను కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ వైసీపీ శ్రేణుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వైఎస్ భారతమ్మ జన్మదిన కేకును ఎమ్మెల్యే కట్ చేసి ఆ కేకును వైకాపా నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్లు అస్లాం, లక్ష్మన్న, కౌన్సిలర్లు విజయుడు, డ్రైవర్ మద్దిలేటి, నందకిశోర్, మునగాల సర్పంచ్ రామాంజినేయులు, కెడిసిసి డైరెక్టర్లు పత్తిరంగడు, సత్యాలు, వైకాపా నాయకులు క్రాంతిగౌడ్, దండు శ్రీను, టక్కుమధు, ప్రభాకర్, సుధాకర్, గొల్ల లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.